# 23

# లోకం మీద దేవుని తీర్పు

## (యెషయా 24)

ఈ ప్రవచన విభాగంలో (24-27 అధ్యాయాలు), ఈ లోకమంతటిపై దేవుని తీర్పును గురించి ప్రస్తావిస్తున్నాడు (24 అధ్యాయం). ఆయన యొక్క నీతిని ఆధారం చేసుకొని గమనించినట్లయితే తీర్పు తప్పని సరియైయున్నది. దేవునికి స్తుతి కీర్తన పాడుతూ యెషయా ప్రవక్త దుష్టులపై తప్పని సరి అనియు నమ్మకస్థులకు విడుదల అని వ్యక్తం చేస్తున్నాడు (25 అధ్యాయం). సంతోషభరితమైన గీతంలో ఒక సత్యాన్ని యిమిడ్చుచున్నాడు. అదేమనగా, ప్రభువు యొక్క కాపుదలమీద ఎవరైతే ఆధారపడియుంటారో వారికి కష్ట దినాలు ఎంతో హాయిగా సాగుతుందని తెలియజేయబడింది (26 అధ్యాయం). దుష్టత్వాన్ని శిక్షించడం గురించి చెప్పడంలో అతడొక అలంకార రూపకమైన సూచనగా మాట్లాడుతూ వివరిస్తున్నాడు, మరియు రాబోవు కాలంలో తన ప్రజలు ఆయనను "పరిశుద్ధ పర్వతంమీద" (27 అధ్యాయం) ఆరాధిస్తారు.

### భూమిని పాడుచేయును (24:1-6)

> ఆలకించుడి, యెహోవా దేశమును వట్టిదిగా చేయుచున్నాడు, ఆయన దాని పాడుగాచేసి కల్లోలపరచుచున్నాడు, దాని నివాసులను చెదరగొట్టుచున్నాడు. ప్రజలకు కలిగినట్లు యాజకులకు కలుగును, దాసులకు కలిగినట్లు యజమానులకు కలుగును. దాసీలకు కలిగినట్లు వారి యజమానురాండ్రకు కలుగును. కొనువారికి కలిగినట్లు అమ్మువారికి కలుగును, అప్పిచ్చువారికి కలిగినట్లు అప్పు పుచ్చుకొనువారికి కలుగును. వడ్డికిచ్చువారికి కలిగినట్లు వడ్డికి తీసుకొనువారికి కలుగును. దేశము కేవలము వట్టిదిగా చేయబడును, అది కేవలము కొల్లసొమ్మగును. యెహోవా ఈలాగు సెలవిచ్చియున్నాడు – దేశము వ్యాకులముచేత వాడిపోవుచున్నది, లోకము దుఃఖముచేత క్షీణించిపోవుచున్నది భూజనులలో గొప్పవారు క్షీణించిపోవుచున్నారు. లోకనివాసులు ధర్మశాసనములను అతిక్రమించియున్నారు. కట్టడను మార్చి నిత్యనిబంధనను మీరియున్నారు. దాని నివాసులచేత లోకము అపవిత్రమాయెను. శాపము దేశమును నాశనము చేయుచున్నది. దాని నివాసులు శిక్షకు పాత్రులైరి, దేశనివాసులు కాలిపోయిరి, శేషించిన మనుష్యులు కొద్దిగానేయున్నారు.

"ఆలకించుడి" (*hinneh*) ఇది మొదటి అధ్యాయంలో ప్రారంభపు మాటగాయున్నది. ఈ మాట యెషయా ప్రవచనంలో ఎనభై ఒక్కసార్లు వాడబడుచూ ప్రాముఖ్యమైన విషయాలను చెప్పడంలో ఉపయోగకరంగా ఉన్నది (ఉదాహరణకు, 3:1; 5:26; 7:14; 12:2; 13:9). ఇక్కడ యెషయా యిలా ప్రకటిస్తున్నాడు, "ఆలకించుడి, యెహోవా దేశమును వట్టిదిగా చేయుచున్నాడు, ఆయన దాని పాడుగాచేసి కల్లోలపరచుచున్నాడు, దాని నివాసులను చెదరగొట్టుచున్నాడు." ఇక్కడ "భూమి" (ఆంగ్లములో) అనగా అది భూమియంతటిని పూర్తి విశ్వాన్ని అని అర్థం (ఆదికాండము 1:10) లేదా కొంత భూభాగాన్ని అనగా ఇశ్రాయేలు

దేశాన్ని (యెషయా 2:7, 8) సూచిస్తుంది. కొందరైతే భూమి యంతటిని సూచిస్తుందంటారు,[1] మరి కొందరు పాలస్తీనాలోని కొన్ని దేశాలు అంటారు, సిరియా, మెసొపొటోమియా, మరియు ఐగుప్తు.[2] పై పేర్కొనబడిన దేశాలను వారివారి పాపాన్నిబట్టి దేవుడెలా తీర్పు తీర్చాడో అదే మాదిరిగా దేవునిపై తిరుగుబాటు చేసిన దేశాలను, తనచిత్తాన్ని కొట్టిపారవేసిన దేశాలను సైతం అలాంటి శిక్షకే పంపిస్తాడు అనే ఈ సూత్రాన్ని తెలుసుకోగలరు.

ఆ తీర్పు గురించి వివరించడానికి ప్రవక్త యిలా చెబుతున్నాడు, "ప్రజలకు కలిగినట్లు యాజకులలకు కలుగును, దాసులకు కలిగినట్లు యజమానులకు కలుగును ..." (2 వచనం). శక్తి, స్థాయి, పేరు ప్రతిష్ఠలు పోల్చి చూచుకుంటే తీర్పులో ప్రత్యేకత లేదంటూ యెషయా చూపిస్తున్నాడు.

సంపూర్ణ నాశనం గురించి ప్రత్యేకంగా చెప్పడానికి ఎంత ఖచ్చితమైన పదజాలాన్ని వాడుచున్నాడో యెషయా 3వ వచనంలో కనిపిస్తుంది: "దేశము కేవలము వట్టిదిగా చేయబడును, అది కేవలము కొల్లసొమ్మగును. యెహోవా ఈలాగు సెలవిచ్చియున్నాడు ..." ఏదైతే ప్రవచించబడిందో అవి ఎంతో వాస్తవమైనవి ఎందుకంటే దేవుడు తన ఉద్దేశాన్ని ప్రవక్తకు వ్యక్తం చేశాడు కాబట్టి.

4వ వచనంలో వివరించబడిన సంభవాలు యింకా జరగకపోయినప్పటికి, అవి జరిగినట్టుగా ప్రవక్త ప్రవచించాడు కాబట్టి అవి జరిగినట్టే.[3] ప్రవక్త మనస్సులో ఆ సంభవాలన్ని ఎంతో స్పష్టంగా నిలిచిపోయాయి కాబట్టి అవి జరిగినట్టేనని గ్రహించనగును. పలానిది జరుగబోవుచున్నదని దేవుడే సెలవిచ్చినప్పుడు అది అప్పటికే జరిగిపోయిందని ఖాయం.

*లోకం* మీద దేవుని తీర్పు కుమ్మరించబడడానికి గల మూడు నిందలు 5వ వచనంలో ఉన్నవి: "లోకనివాసులు ధర్మశాసనములను అతిక్రమించియున్నారు. కట్టడను మార్చి నిత్యనిబంధనను మీరియున్నారు. దాని నివాసులచేత లోకము అపవిత్రమాయెను." ధర్మశాస్త్రం (*torah*) అనునది దేవుని బయల్పాటు తెలియజేస్తుంది; ప్రజలైతే ఈ చట్టాలకు అనుగుణంగా జీవించడానికి నిరాకరిస్తున్నారు. "కట్టడలు" (*choq*) అనునవి దేవుడు నియమించిన మౌలికమైన నీతి నియమ నిబంధనలు. మోషే ధర్మశాస్త్రంలో ఎంతో వివరణాత్మకంగా ఉన్నాయి. అంతకంటే కూడ ఒక వ్యక్తి కట్టడలననుసరించి ఎలా జీవించగలడో ఆ కట్టడాల గురించి అబ్రాహాముకు సైతం ముందుగానే తెలియును (ఆదికాండము 26:5) "నిత్య నిబంధన" (*berith 'olam*) అనునది దేవునితో సంబంధ బాంధవ్యాలు కలిగి జీవించడానికి ఒక నిబంధన లేక ఒప్పందంలాంటిది. కాని ఈ నిబంధననుసరించి జీవించడానికి ప్రజలు విఫలులైనారు.

ఈ విధంగా చట్టాన్ని ఉల్లంఘించి పాపం చేయడం గురించి 6వ వచనంలో యున్నది: "శాపము దేశమును నాశనము చేయుచున్నది. దాని నివాసులు శిక్షకు పాత్రులైరి." దేవునితో వారికున్న నిబంధనను వారు అవిధేయులవడం ద్వారా దేశం మీదకు శాపం కొనితేడానికి కారణమవుతుంది అని చెప్పబడింది (ద్వితీయోపదేశకాండము 28:15–19). ఏ దేశమైనప్పటికి విశ్వవ్యాప్తంగా ఉన్న సూత్రం మాత్రం వ్యక్తం చేయబడినది. ఇశ్రాయేలీయులకు ఏది వర్తించబడినదో అదే అన్ని దేశాలకు వర్తిస్తుంది. దేవుని యొక్క నీతిన్యాయాల ప్రభుత్వం అంతటా అందరికి ఒకేవిధంగా వర్తించుచున్నదని ఈ రోజు మనం తెలుసుకొనియుండాలి. ప్రజలంతా పాపులైయున్నారు వారికి రక్షణ అవసరమైయున్నది.

## పట్టణంలో అలజడి అంధకారం (24:7-13)

క్రొత్త ద్రాక్షారసము అంగలార్చుచున్నది
ద్రాక్షావల్లి క్షీణించుచున్నది
సంతోష హృదయులందరు నిట్టూర్పు విడుచుచున్నారు.
తంబురల సంతోషనాదము నిలిచిపోయెను
ఉల్లసించువారి ధ్వని మానిపోయెను
సితారాల యింపైన శబ్దము నిలిచిపోయెను
పాటలు పాడుచు మనుష్యులు ద్రాక్షారసము త్రాగరు
పానము చేయువారికి మద్యము చేదాయెను
నిరాకారమైనపట్టణము నిర్మూలము చేయబడెను
ఎవడును ప్రవేశింపకుండ ప్రతి యిల్లు మూయబడియున్నది.
ద్రాక్షారసము లేదని పొలములలో జనులు కేకలు వేయుచున్నారు
సంతోషమంతయు అస్తమించెను
దేశములో ఆనందము లేదు.
పట్టణములో పాడు మాత్రము శేషించెను గుమ్మములు విరుగగొట్టబడెను
ఒలీవ చెట్టును దులుపునప్పుడును
ద్రాక్షాఫలములకోత తీరినతరువాత పరిగె పండ్లను
ఏరుకొనునప్పుడును జరుగునట్లుగా
భూమిమధ్య జనములలో జరుగును.

గతంలో కనువిందు చేసిన ఆనందోత్సహాలు మరియు సంబరం విస్తారమైన కోత స్థానంలో ఈ రోజున నిట్టూర్పులకు, రోధన కన్నీరుకు మార్చబడింది (7-11 వచనాలు). గుంపుగా విందులు వినోదాలు జరుపుకున్నవారు దేవునికి అవిధేయులై తిరుగుబాటుచేసినందున దేవునికి వారి వెన్ను చూపినందున, యిక వారికి యిలాంటి అవకాశాలే ఉండనే ఉండవు సుమా! ప్రవక్త యిలా అంటున్నాడు, "నిరాకారమైనపట్టణము నిర్మూలము చేయబడెను" (10 వచనం). "నిరాకారమైన" ("chaos") అనే యిదేమాట ఆదికాండము 1:2లో వాడబడినది అనగా దేవుడు తన కళానైపుణ్యముతో లోకాన్ని సృష్టించకముందు అసలు లోకమెలావున్నదని చెప్పడానికి మాత్రమే. యుద్ధ వినాశం వలన ధ్వంసమైన నిర్మానుష్యమైన పట్టణాన్ని గురించి యెషయా ఈ పదాలు వాడుచున్నాడు. (ఈ మాటలు తర్జమాలో 34:11లో "desolation" అని వాడబడింది.)

ఈ విపరీతమైన భయానక పరిస్థితులను వివరించడానికి యెషయా "గుమ్మములు విరుగగొట్టబడెను" (12 వచనం) అంటున్నాడు. ఈ గుమ్మములు అనబడినవి ఒక పట్టణమ యొక్క క్షేమం కోసమైన ఆఖరి ఆధారాలు మాత్రమే. పంట కోతలు అయిన పిమ్మట ఎక్కడో కొద్దిగా ద్రాక్షావల్లులు ఏదో కొన్ని ఓలీవలు మాత్రమే వదలిపెట్టబడతాయి (13 వచనం). ఇది దేశంలో విడచిపెట్ట ఉద్దేశించి శేషమునకు సూచనగా చెప్పబడినది అని గ్రహించగలము.

## మిగతా విడిచిపెట్టబడిన జనులు దేవుని స్తుతించెదరు (24:14-16)

శేషించినవారు బిగ్గరగా ఉత్సాహధ్వని చేయుదురు
యెహోవా మహాత్మ్యమునుబట్టి సముద్రతీరముననున్న వారు కేకలు వేయుదురు.

అందునుబట్టి తూర్పుదిశనున్నవారలారా, యెహోవాను ఘనపరచుడి
సముద్ర ద్వీపవాసులారా, ఇశ్రాయేలు దేవుడైన యెహోవా నామమును ఘనపరచుడి.
నీతిమంతునికి స్తోత్రమని భూదిగంతమునుండి సంగీతములు మనకు వినబడెను.
అప్పుడు నేను – అయ్యో నాకు శ్రమ
నేను చెడిపోతిని చెడిపోతిని.
మోసము చేయువారు మోసము చేయుదురు
మోసము చేయువారు బహుగా మోసము చేయుదురు.

ఈ తీర్పు తట్టుకొని బైటపడినవారు అంటూ యీ వాక్య భాగంలో మన గమనం మళ్ళించబడుచున్నది. 14వ వచన ప్రారంభంలోనే "శేషించినవారు" అంటూ నొక్కివక్కాణించబడింది: "శేషించినవారు బిగ్గరగా ఉత్సాహధ్వని చేయుదురు." ఇక్కడ 13వ వచనంలో కూడ "వారు" అంటూ శేషించిన జనము అని అర్థం లభిస్తుంది.[4] "దేవుని యొక్క ఔనత్యం" అనునది సంతోషించడానికిగల కారణమైయున్నది (35:2 చూడు). "పశ్చిమ" నుండి "తూర్పు" అనగా "భూదిగంతములనుండి" (14–16 వచనాలు) అని అర్థం. అక్కడనుండే దేవుని మహాత్మ్యము మరి నీతినిబట్టి ఆయనకు ఘనత ఆపాదిస్తు సంబరం జరగబడును.

ఈ నాశనాన్ని విధ్వంసకాండను యెషయా ఎంతో కళ్ళకు కట్టినట్లు వివరిస్తున్నాడు. 16వ వచనాన్ని హెబ్రీయుల భాషలో వాడబడిన పదజాలం తర్వాత ఐదు మాటలు మన గమనాన్ని ఆకర్షిస్తున్నాయి. "అయ్యో నాకు శ్రమ." ఈ మాటలు మూలపదమైన *bagad* అనే పదంనుండి ఉద్భవిస్తున్నాయి అని దీని భావం. మరియు "మోసముచేత దోచుకొనుట" అని అర్థం కావున "ఎంతో మోసకరంగా" వ్యవహరించబడేవని అర్థం.

## తప్పించుకోలేని తీర్పు (24:17–20)

భూనివాసీ, నీమీదికి భయము వచ్చెను
గుంటయు ఉరియు నీకు తటస్థించెను
తూములు పైకి తీయబడియున్నవి
భూమి పునాదులు కంపించుచున్నవి
భూమి బొత్తిగా బద్దలై పోవుచున్నది
భూమి కేవలము తునకలై పోవుచున్నది
భూమి బహుగా దద్దరిల్లుచున్నది
భూమి మత్తునివలె కేవలము తూలుచున్నది
పాకవలె ఇటు అటు ఊగుచున్నది
దాని అపరాధము దానిమీద భారముగా ఉన్నది అది పడి యికను లేవదు.
భయంకరమైన వర్తమానము విని పారుపోవువాడు గుంటలో పడును
గుంటను తప్పించుకొనువాడు ఉరిలో చిక్కును.

ఇక్కడ "భయము," "గుంట," "ఉరి" అనే పదాలు (17 వచనం) ఒకడు బాహాటంగా కావలసి చేసిన కార్యం గురించి వివరిస్తున్నాయి. అంతేగాని ఏదే వాటికవే జరిగిపోయిన కార్యాలన్నట్టుకాదు. కాబట్టి ఈ లోకం దేవుని తీర్పును ఏవిధంగాను తప్పించుకోవడం జరుగదు (18 వచనం).

"బొత్తిగ బద్దలై పోవడం," "తునకలైపోవడం," "దద్దరిల్లడం" అనే పద సముదాయం

ద్వారా భూమియొక్క నాశనాన్ని గురించి 19 మరియు 20 వచనాలలో కళ్ళకు కట్టినట్టు వివరించబడింది. యెషయా ఏమంటున్నాడంటే, "భూమి మత్తువలె కేవలము తూలుచున్నది" అజ్ఞానాతిక్రమమును బట్టే ఇదంతా జరిగింది.[5] ఇక్కడ "ఆజ్ఞలు మీరుట" అంటే దేవునిపై తిరుగుబాటు చేయుట అని. ఆ ఒక్క తప్పువలన యింత ఘోరం జరిగింది అని అర్థం.

## యెహోవా యొక్క పరిపాలన (24:21–23)

> ఆ దినమున యెహోవా ఉన్నత స్థలమందున్న ఉన్నత స్థల సమూహమును
> భూమిమీదనున్న భూరాజులను దండించును
> చెరపట్టబడినవారు గోతిలో చేర్చబడునట్లుగా
> వారు చేర్చబడి చెరసాలలో వేయబడుదురు
> బహుదినములైన తరువాత వారు దర్శింపబడుదురు.
> చంద్రుడు వెలవెలబోవును
> సూర్యుని ముఖము మారును
> సైన్యములకధిపతియగు యెహోవా సీయోను కొండ మీదను యెరూషలేములోను
>     రాజగును.
> పెద్దలయెదుట ఆయన ప్రభావము కనబడును.

"ఆ దినమున … దండించును" అని యెషయా ఎప్పుడైతే చెప్పినాడో (21 వచనం), అతడు దేవుని శిక్షా తీర్పు సమయాన్ని గురించి ప్రస్తావిస్తున్నాడని అర్థం. ఎవరైనా సరే వారు గనుక దేవుని ఆధిక్యతలో చొరబడాలని ఘనతపొందాలని ప్రయత్నిస్తారో వారు తప్పక శిక్షించబడతారు (22 వచనం). "చంద్రుడు," "సూర్యుడు" (23 వచనం), వీటిని అన్యులు ఆరాధిస్తారు. యెషయా ఈ సందర్భంగా చెప్పేదేమనగా, "సైన్యములకు అధిపతియగు యెహోవా సీయోను కొండమీదను యెరూషలేములోను రాజగును. మరియు ఆయన ప్రభావము" అంతటా కనబడును అని. ఆత్మీయ సీయోను, ఆత్మీయ యెరూషలేము అనువాటిని గూర్చి మాట్లాడుతున్నప్పుడు హెబ్రీ గ్రంథకర్త తన మనసులో వీటి గురించే ఆలోచిస్తున్నాడని గ్రహించనగును:

> "ఇప్పుడైతే సీయోననను కొండకును, జీవముగల దేవుని పట్టణమునకు, అనగా పరలోకపు యెరూషలేమునకును, వేవేలకొలది దేవదూతలయొద్దకును, పరలోకమందు వ్రాయబడి యున్న జ్యేష్ఠుల సంఘమునకును, వారి మహోత్సవమునకును, అందరి న్యాయాధిపతియైన దేవుని యొద్దకును, సంపూర్ణసిద్ధి పొందిన నీతిమంతుల ఆత్మల యొద్దకును, క్రొత్త నిబంధనకు మధ్యవర్తియైన యేసునొద్దకును హేబెలుకంటే మరి శ్రేష్ఠముగ పలుకు ప్రోక్షణ రక్తమునకును మీరు వచ్చియున్నారు" (12:22–24).

---

సూచనలు

[1]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 197. James Burton Coffman and Thelma B. Coffman, *Commentary on Isaiah,* James Burton Coffman Commentaries, The Major Prophets, vol. 1 (Abilene, Tex.: ACU Press, 1990), 217; Terry Briley, *Isaiah,* vol. 1, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co, 2000), 233; Clyde M. Woods, *People's*

*Old Testament Notes: Isaiah* (Henderson, Tenn.: Woods Publications, 2002), 102. [2]John T. Willis, *Isaiah,* The Living Word Commentary on the Old Testament (Abilene, Tex.: ACU Press, 1980), 268; John D. W. Watts, *Isaiah 1-33*, Word Biblical Commentary (Waco, Tex.: Word Books, 1985), 315-16. [3]హెబ్రీయులు "ప్రవచన పరిపూర్ణతకు" సంబంధించిన మరొక ఉదాహరణ ఉంది. అందులో భూతకాలమును ఉపయోగిస్తారు. ఎందుకంటే దేవుడు దానిని సంభవించుటకు తీర్మాణించాడు గనుక అది నెరవేరును అనే అర్థంతో వాడుతారు. దేవుడు ఉద్దేశించునది నిజానికి జరుగును. [4]Edward J. Young, *The Book of Isaiah,* vol. 2, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1965), 168. [5]ఇక్కడ "అతిక్రమించుట" అనే దానికి హెబ్రీ మూలం *pesha*. యెషయా ఈ ప్రత్యేకమైన పదాన్ని 1:2లో వాడినాడు.

---

# వాక్యభాగాన్ని బోధించుట

ఎడ్డీ క్లోయర్

---

## ❖❖❖ జీవితమును గురించిన సత్యాలు ❖❖❖
## (24 అధ్యాయము)

ఒక పెద్ద సుధీర్ఘమైన తీర్పును గురించి ఈ ప్రవచనం మనకు చెబుతుంది. అది యిలా ప్రారంభమవుతుంది, "ఆలకించుడి, యెహోవా దేశమును వట్టిదిగా చేయుచున్నాడు, ఆయన దాని పాడుగాచేసి కల్లోలపరచుచున్నాడు. దాని నివాసులను చెదరగొట్టుచున్నాడు. … దేశము కేవలము వట్టిదిగా చేయబడును అది కేవలము కొల్లసొమ్మగును. యెహోవా ఈలాగు సెలవిచ్చియున్నాడు" (1–3 వచనాలు).

ఈ అమోఘమైన తీర్పును అనేక శ్రేష్ఠమైన ఆలోచనలను మనలో రేకెత్తిస్తున్నది. ఈ జీవితం గురించిన ప్రాముఖ్యమైన సత్యాలేమిటి?

*పాపాలు తప్పక శిక్షించబడడం మొదటి సత్యం.* ప్రవచనం ఏమని చెబుతుందంటే, "లోకనివాసులు ధర్మశాసనములను అతిక్రమించియున్నారు. కట్టడను మార్చి నిత్యనిబంధనను మీరియున్నారు. దాని నివాసులచేత లోకము అపవిత్రమాయెను" (5 వచనం). తరుచుగా మనకు కనిపించేదేమంటే, దుష్టులు పేరు ప్రతిష్ఠలు సంపాదించుకోవడం, వారికే మెచ్చుకోలు, హెచ్చింపబడుట జరుగుచుండడం. కాని దేవుని సమయంలో ఆయన బలిష్ఠమైన హస్తము క్రిందికి ఆయన కోపాగ్నిని వారు ఎదర్కోవలసివస్తుంది. మనకేం తెల్పబడిందంటే, "శాపము దేశమును నాశనము చేయుచున్నది. దాని నివాసులు శిక్షకు పాత్రులైరి దేశనివాసులు కాలిపోయిరి శేషించిన మనుష్యులు కొద్దిగానే యున్నారు" (6 వచనం).

*రెండవ సత్యమేమనగా, దేవుని ఉద్దేశాలు తప్పక నెరవేరతాయి.* దేవుని నిత్య ప్రణాళికలు ఆయన తన ఉద్దేశాలకనుగుణంగా జీవిస్తూ తనకు పరిశుద్ధమైన సేవ చేయాలని ప్రజలను కోరుకుంటాడు. కానీ, వారు నిరాకరించినట్లయితే ఆయన తన సొంత విధానములో తన నిత్య ప్రణాళికను కొనసాగించుకొనగలడు.

*మూడవ సత్యమేమనగా, ఎవరైతే ఆయనయందు పూర్తి నమ్మిక ఉంచుతారో వారిని చేర్చుకుంటాడు.* ఆయన నమ్మకానికి, సత్యానికి నెలవైన నిత్య దేవుడు. ఆయన శక్తికి బలహీనతకు మధ్య తటస్తంగా ఉండేవాడు కాదు. తన ఘనతను గౌరవాన్ని తగ్గించుకునేవాడుకాదు. ఎవరైతే ఆయనయందు విశ్వాసముతో నమ్మిక ఉంచుతారో, వారిని

ఆయన అంగీకరిస్తాడు, ప్రేమిస్తాడు, రక్షిస్తాడు.

జీవితమును తీర్పు అనుసరిస్తుంది. ఇదే సత్యము అన్నిటిల్లో కొనసాగుతుంది. పాపులు తమను సృష్టించిన నీతిగల దేవుని చేతిలో నిత్యము తీర్పునకు గురవుతారు. మనుష్యులు ఏమి చేసిన దేవుని ఉద్దేశం మాత్రము తప్పక నెరవేరుతుంది. మరియు విశ్వాసముతో తన వద్దకు వచ్చు ప్రతివారిని అంగీకరిస్తాడు. జీవిత సత్యాలను మనము తప్పక అర్థంచేసుకొని ఉండాలి.

## ❖❖❖ సార్వభౌముడైన న్యాయాధిపతి ❖❖❖
## (24 అధ్యాయము)

దేవుడు భూమి అంతటికి సార్వభౌముడైన న్యాయాధిపతి, ఈ భూమి అంతా దేవుని యొక్క కోపాగ్ని అనబడిన బలమైన హస్తముక్రింద చలించిపోతుందని యెషయా తన ప్రవచనములో చిత్రీకరించాడు: "భూమి మత్తునివలె కేవలము తూలుచున్నది. పాకవలె ఇటు అటు ఊగుచున్నది, దాని అపరాధము దానిమీద భారముగా ఉన్నది అది పడి యికను లేవదు. భయంకరమైన వర్తమానము విని పారిపోవువాడు గుంటలో పడును. గుంటను తప్పించుకొనువాడు ఉరిలో చిక్కును" (20 వచనం).

ఈ అధ్యాయము దేవుని యొక్క తీర్పు ఈ భూమిపై నిలిచి ఉన్నది అన్న గ్రహింపు ద్వారా ఇది దేవుని యొక్క లక్షణాన్ని ప్రత్యక్షపరచుచున్నది. ఆయన దహించు అగ్నిలాంటి న్యాయాధిపతి అంటూ, మన మనస్సుల్లో చిత్రీకరించుకొనగలము.

*ఆయన నీతిమంతుడైన న్యాయాధిపతి.* ఆయన ఏమైయున్నాడో దాన్నిబట్టి ప్రజలందరికి తీర్పు తీరుస్తాడు. ఆయన నీతి మరియు ఆయన పరిశుద్ధత పాపానికి శిక్ష విధించటానికి సరిగ్గా సరిపోతుంది. దుష్టత్వానికి శిక్ష విధించబడవలసినదే, లేనట్లయితే దేవుడు దేవుడే కాదు.

*ఆయన పక్షపాతికాని న్యాయవాధి.* ఆయన పెద్దవారికి, చిన్నవారికి, ధనికులకు పేదవారికి సమానంగా తీర్పుతీరుస్తాడు. ఆయన లెక్క చూచినప్పుడు ఎవ్వరు కూడ తప్పించుకొనలేరు (18 వచనం).

*ఆయన సమస్తానికి న్యాయాధిపతి.* ఆయన భూమికి న్యాయం తీరుస్తాడు – ప్రతి వ్యక్తికి న్యాయం తీరుస్తాడు, ప్రతి దేశానికి, పట్టణానికి న్యాయం తీరుస్తాడు. ప్రజలందరికి కూడా ఆయననుండే వచ్చారు. వారందరు జవాబుధారిగా జీవించాలి. ఆయన ప్రతి చిన్న పాపాన్ని ప్రతి ఒక్క వ్యక్తిని చూచి చూడనట్లు దాటిపోడు.

ఈ ప్రవచనము యొక్క అంశాన్నిబట్టి మనం ఆశ్చర్యపడనవసరం లేదు. దేవుని యొక్క లక్షణాల్లో ఒక లక్షణం ఆయన సృష్టిపై న్యాయము తీర్చుట అను గొప్ప లక్షణమై ఉన్నది. ఆయన యొక్క నీతి, పరిశుద్ధత, ప్రతిష్ఠిత పాపానికి తీర్పుతీర్చటానికి ఒక ఆస్కారమైయున్నది, ఆయన సత్యం తీర్పు తీర్చుటకు ప్రమాణికతగా యివ్వబడింది. దేవుని యొక్క కృపను మనం జ్ఞాపకం చేసుకుందాము, అంతేగాక మనము ఆయనకు జవాబుదారిగా బ్రతకాలన్న విషయం కూడ మరి ఎక్కువగా గుర్తెరిగి జీవించుదాం.